17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 27 ఫిబ్రవరి 2024
పేజీలు : 9

# సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



## అభివృద్ధి పనుల నిధుల గురించి సిఎంకు విన్నవించిన ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరీ 26): వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోమవారం నాడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కలిశారు హైదరాబాద్ నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కలసి తాండూరు కు సంబం దించిన వివిధ సమస్యలను విన్నవించి అందుకు సం బం. దించి వివిధ అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. మిగతా 2లో

# రెండు గ్యారంటి పథకాలకు ఏర్పాట్లు పూర్తి

- రెండు గ్యారంటి పథకాలు ప్రారంభించనున్న సీఎం
- మహిళలను పెద్ద ఎత్తున తరలించేందుకు ఏర్పాట్లు
- సభ ప్రాంగణం వద్ద ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు





చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 26) :

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటిలో భాగంగా రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించున్నారు. సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శశాంక పర్యవేక్షణలో జరుగుతున్నాయి. జిల్లాలోని ఆయా శాఖల అధికారులు సభ ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి మహిళలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మహిళలకు సంభంధించిన పథకాలు కావడంతో మహిళలను పెద్ద ఎత్తున సభకు తరలించాలని రాష్ట్ర యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సభ ప్రాంగణం వద్ద ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. సాయంత్రం 6 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభ ప్రాంగణానికి చేరుకుంటారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

- 455 పెండింగ్ పనులు మార్చిలోపు పూర్తి చేయండి
- జడ్పి చైర్ పర్సన్ సునీతారెడ్డి ఆదేశం
- సాంఘిక సంక్షేమం, పనుల కమిటీలపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి26): జిల్లాలో పెండింగ్ లో ఉన్న 455 పనులు మార్చి 31లోపు పూర్తి చేయాలని జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లాపరిషత్ కార్యాలయంలో పనులు, సాంఘీక సంక్షేమం స్టాండింగ్ కమిటీలపై ఆమె సమీక్ష చేశారు. జిల్లా పరిషత్ కింద రూ.14 కోట్లతో మంజూరు చేసిన 428 పనులు, 15 ఆర్థికసంఘం నుంచి రూ.4.87 కోట్లు విలువ చేసే 156 పనుల్లో ఇంకా 27 పనులు నేటికి పెండింగ్ ఉండడంపై అధికారులను ప్రశ్నించారు. వచ్చే మార్చి చివరి నాటికి ఎట్టిపరిస్థితుల్లో పనులు పూర్తికావాలని సూచించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. అంతకు ముందు సాంఘీక సంక్షేమంపై అధికారులతో సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సుధీర్, జడ్పిటీసీలు శ్రీనివాస్ రెడ్డి, ధారసింగ్, సంతోష, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరాఘవేంద్ర ఉడిపి హెూటల్ ప్రారంభం

## మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టీచర్స్ కాలనీ భారతి స్కూల్ వద్ద శ్రీ రాఘవేంద్ర ఉడిపి హోటల్ ను మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. మిగతా 2లో

# రూ. 24.35 కోట్లతో వికారాబాద్ రైల్వే జంక్షన్ అభివృద్ధి

## వర్చువల్ విధానం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన ప్రధాని నరేంద్రమోడీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24): వికారాబాద్ రైల్వే స్టేషన్ 24.35 కోట్లతో అభివృద్ధి చెందనుంది. కేంద్ర ప్రభుత్వ పథకం అమృత్ భారత స్టేషన్ స్కీం కింద వికారాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులను దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ విధానం ద్వారా స్కీమును వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రారంభించారు. వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయడానికి 24.35 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. మంజూరు అయిన నిధులతో రైల్వే స్టేషన్ ను ఆధునిక హంగులతో తీర్చిదిద్దుతారు. ప్రయాణికులు విశ్రాంతి తీసుకోవడానికి ఎసి గది నిర్మించనున్నారు. మిగతా 2లో



సూర్య
మంగళవారం
27 ఫిబ్రవరి 2024

# పేరుకే నోటీసులు.. తరువాత సెటిల్మెంట్లు

- వ్యక్తికి వృత్తికి విలువివ్యని రాధాకృష్ణన్ రెడ్డి
- ఈ దొంగ చేసే పనులకు నేను మాటలు పడాల..?
- చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణ రెడ్డి
- న్యూస్ రాస్తే నీకెంది శివ నీకేం కావాలో చెప్పు సెటిల్ చేస్తా




మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26) :గత వారం రోజులుగా ప్రముఖ సూర్య తెలుగు దినపత్రికలో అక్రమ నిర్మాణాలపై ప్రచురితమైన వార్త కథనులపై స్పందించని టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి బాగోతం ఒక్కొకటిగా బయటపడుతుంది. ఒక్కొక్క నిర్మాణానికి సుమారు లక్షల రూపాయల్లో వసూలు చేశాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మేడ్చల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు తమ్ముడు నిర్మాణం చేపడితే అతని వద్ద సుమారు 3 లక్షల రూపాయలు లంచం అడిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మేడ్చల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాధాకృష్ణారెడ్డి చేసిన అవినీతి అంతా ఇంత కాదని బాధితులతో పాటు కౌన్సిలర్లు సైతం చెప్పడం ఆశ్చర్యం.

**పేరుకే నోటీసులు తర్వాత సెటిల్మెంట్లు :**

గత వారం రోజులు సూర్యాపత్రికలో ప్రచురితమైన అక్రమ నిర్మాణాల విషయంలో పేరుకే నోటీసులు అందజేసి అక్రమ నిర్మాణదారుల నుంచి నిర్మించిన కట్టడాలను కూల్చివేయకుండా సెటిల్మెంట్లు చేసుకోవాలని పలువురు అక్రమ నిర్మాణదారులు చెప్పడం విశేషం. అక్రమ నిర్మాణాలపై స్పందించాల్సిన టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి కనీసం తన ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించకుండా అక్రమంగా నిర్వహిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

**వ్యక్తికి వృత్తికి విలువివ్యని రాధాకృష్ణ రెడ్డి :**

మేడ్చల్ పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్గా విధులు నిర్వహిస్తున్న రాధాకృష్ణారెడ్డి వ్యక్తికి గాని వృత్తి కానీ విలువ ఇవ్వడం లేదని స్పష్టంగా అర్థం అవుతుంది. గత వారంలో సూర్య దినపత్రికలిలో అక్రమ కట్టడాల విషయంలో సంజాయిషీ కావాలంటే తన అధికారిక కార్యాలయానికి పిలిచి ప్రశ్నించాలి తప్ప ప్రైవేటు వ్యక్తుల స్థలంలోకి పిలిచి లినువ్వెందివ్వా నీకు పైసలు ఇస్తే రాయవు పైసలు ఇవ్వకపోతే రాస్తావా అని వ్యంగంగా మాట్లాడే రాధాకృష్ణారెడ్డికి దీటుగా సూర్య దినపత్రిక ప్రతినిధి మాట్లాడుతూ నీలా ఎక్కడపడితే అక్కడ అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసే వ్యక్తిని నేను కాదు నేను వ్యక్తిగతంగా వసూలు చేసినట్టు ఒక్క దగ్గర సమాచారం ఇప్పిస్తే చాలు నా వృత్తికి స్వస్తి పలుకుతానని చెప్పడమే కాకుండా వయా అనే మాటలు మాట్లాడితే పడడానికి నీ కిందిస్థాయి సిబ్బందిని కాదు అని బదులు సమాధానం ఇవ్వడంతో మౌనంగా ఉండిపోవడం ఆయన చేసిన పనులకు ఇదొక నిదర్శనం. దీంతోపాటు పలువురు పత్రికా విలేకరులను, మీడియా సిబ్బందిని సైతం తన నోటికొచ్చినట్లు బెదిరించినట్లు సమాచారం.

**ఈ దొంగ చేసే పనులకు నేను మాటలు పడాల..? :**

ఈ దొంగ చేసే పనులకు నేను మాటలు పడాల అని స్వయంగా మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ మర్రి దీపిక భర్త మర్రి నరసింహారెడ్డిని అనడం ఏంటని కిందిస్థాయి సిబ్బంది రాజేష్ ఆశ్చర్య వ్యక్తం చేశారు. సూర్య దినపత్రికలో వార్త ప్రచురితమైన విషయంపై సదరు టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డిని వివరాల కోసం తన కార్యాలయానికి వెళ్లగా చైర్మన్ భర్త ఈ దొంగ జి ప్లస్ టు కు అనుమతి తీసుకొని త్రీ ఫ్లోర్ తో పాటు పెంట్ హౌజ్ వేయడం ఏంది ఆయన పద్ధతేంది అనడం ఆశ్చర్యం. దీన్నిబట్టి మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ తో పాటు తన భర్తకి ఇవ్వని మర్యాద స్థానిక ప్రజలకు ఎలా ఇస్తాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**న్యూస్ రాస్తే నీకెంది శివ నీకేం కావాలో చెప్పుసెటిల్ చేస్తా :**

నువ్వు రోజు రోజుకు అక్రమ కట్టడాలపై నువ్వు రాస్తున్న న్యూస్ విషయంలో నాకు ఇబ్బందిగా ఉంది. ఏదైనా ఉంటే మాట్లాడుకుందాం నీకు న్యూస్ రాస్తే ఏం లాభం ఉండదు ఏదైనా ఉంటే నీకేం కావాలో చెప్పు నీకు నేను సెటిల్ చేస్తా అని చెప్పడం టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణ రెడ్డి అక్రమాలకు నిదర్శనం.



టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణ రెడ్డి

## శ్రీరాఘవేంద్ర ఉడిపి హొటల్ ప్రారంభం



***మొదటిపేజీ తరువాయి...*** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ టీచర్స్ కాలనీ భారతి స్కూల్ దగ్గర కె.హరీష్ రె డ్డి, ఎం డి.అఖిల్స్, ఎం డి నదీబ్, నాగరాజు ల ఆధ్వర్యం లో శ్రీ రాఘవేంద్ర ఉడిపి హోటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ఆమె ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... ఈ ప్రదేశంలో నిరుపేదలు చిరువ్యాపారస్తులు కాలనీవాసులకు అందుబాటులో శ్రీ రాఘవేంద్ర ఉడిపి హోటల్ ఏర్పాటుచేసిన యజమాన్యాన్ని అభినందించారు. రాఘవేంద్ర హోటల్ యజమాన్యం అతిథులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్,బోక్క రాజేందర్ రెడ్డి,పెండ్యాల నరసింహ,కీసర గోవర్ధన్ రెడ్డి,అర్కల భూపాల్ రెడ్డి, కీసర హరినాథ్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు, బి ఆర్ ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కార్యకర్తలు, కిషోర్,భూపేష్ గౌడ్,రామిడి నర్సిరెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు, శ్రీ రాఘవేంద్ర హోటల్ యజమాన్యం కుటుంబ సభ్యులు అభిమానులు యువకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## రూ. 24.35 కోట్లతో వికారాబాద్ రైల్వే జంక్షన్ అభివృద్ధి

***మొదటిపేజీ తరువాయి...*** ప్రయాణికులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రైల్వే స్టేషన్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, ప్లాట్ ఫామ్, టాయిలెట్స్ నిర్మాణాలు, దివ్యాంగులకు అనుకూలమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. రైల్వే స్టేషన్ లో అధునాతన పబ్లిక్ అనౌన్స్మెంట్ విధానం, ఎల్ఈడి డిస్ప్లే తో స్టేషన్ పేరు కలిగిన బోర్డులు, వినియోగదారులకు అనుకూలమైన సూచికల ఏర్పాటు వంటి అదనపు సౌకర్యాలను కల్పించడం జరుగుతుంది. వికారాబాద్ రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ కే.శ్రీనివాస్, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

***మొదటిపేజీ తరువాయి...*** అభివృద్ధి విషయంలో తాండూరు ప్రాంతం బాగా వెనుకబడి ఉందని అందుకు గాను ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు ఇందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుడా సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కాల్వ సుజాత ఉన్నారు.

## సిసి రోడ్డును ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26)ః మండలంలోని చల్లాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 20 లక్షలతో సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడ కూడా ము రుగు వాటర్ రోడ్డుపై నిలవకుండా అదేవిధంగా వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఎన్ఆర్ఈజీఎస్ కింద సిసి రోడ్లు ను ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ శరణ్యయ్య, రైతు సమన్వయ, జిల్లా మెంబర్ మల్లేష్, మాజీ సర్పంచ్ కిష్టమ్మా, బాలరాజ్, లింగప్ప, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దాసరి రాజప్ప, కొముముల, శ్యామప్ప, సి. మహిపాల్, గడ్డం రాములు, కె. రాజు, ఎం. రాఘవేందర్, మాజీ వార్డ్ మెంబెర్స్ సుంకరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కూతురు ఉన్నత విద్య కోసం సైబర్ నేరగాళ్ల చేతులో చిక్కి...



ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 26): కూతురు ఉన్నత విద్యకై లోన్ కోసం జస్ట్ డయల్ ను సంప్రదించిన ఓ తండ్రి సైబర్ నేరగాళ్ల చేతిలో చిక్కి డబ్బులు పోగొట్టుకున్న సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోచారం ఇన్ స్పెక్టర్ బి రాజువర్మ తెలిపిన వివరాలు... పోలీసు స్టేషన్ పరిధి వెంకటాపూర్ పంచాయతీ వైభవ్ కాలనీలో నివాసం ఉంటున్న వేణుగోపాల్ రెడ్డి గత సంవత్సరం డిసెంబర్ నెలలో ఎండీఎస్ చదువుతున్న కూతురు చదువు ఖర్చుల నిమిత్తం రూ.30 లక్షల లోన్ కొరకు జస్ట్ డయల్ కు కాల్ చేశాడు. అదే నెలలో అమిత్ అగర్వాల్ అనే పేరుతో ఓ గుర్తు తెలియని సైబర్ నేరగాడు తాను బజాజ్ ఫైనాన్స్ సర్విస్ నుండి కాల్ చేస్తున్నాను. మీరు అడిగిన రూ.30 లక్షల రుణం కావాలంటే ప్రాసెసింగ్ ఫీజ్ కోసం రూ. 15 వేలు పంపించాలని కోరాడు. దీంతో అతని అకౌంట్ నుండి అడిగిన డబ్బులు పంచించాడు. వెంటనే లోను మంజూరు లేఖను పంపించి వెంటనే ఇన్సూరెన్స్ చేయాలని రూ.47 వేల 500 కావాలని చెప్పగా నమ్మిన బాధితుడు మరల పంపించాడు. అంతటితో ఆగకుండా జీఎస్టీ కోసం రూ.75 వేలు కావాలని చెప్పగా వెంటనే పంపించాడు. మొత్తం రూ.1,37,500 వసూలు చేసి లోను మంజూరు ఇవ్వకుండా మరిన్ని డబ్బులు పంపించాలని కోరుతుండటంతో అనుమానం వచ్చిన బాధితుడు ఆన్ లైన్ లో విచారించగా అమిత్ అగర్వాల్ సైబర్ నేరగాడని తేలింది. అప్పటి నుండి సైబర్ నేరగాడు ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి స్పందించలేదు. మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు పోచారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘణపూర్ మాజీ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డికి పితృవియోగం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 26) : ఘట్‌కేసర్ మండలం ఘణపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బద్దం గోపాల్ రెడ్డి తండ్రి బద్దం యాదిరెడ్డి సోమవారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. ఈ మేరకు బద్దం యాదిరెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గోపాల్ రెడ్డికి ధైర్యం చెప్పారు. మధ్యాహనం అనంతరం అంతిమ్మ సన్మకారలు నిర్వహించారు.



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 25): మండలంలోని చౌదరిగూడ గ్రామం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన తై బజారు వేలంపాట కార్యక్రమానికి డిఎల్ పిఓ సాంబిరెడ్డి విచ్చేయగాపంచాయతీ కార్య దర్శి కార్యాలయంలో ఎంపీటీసీ పులికంటి భాస్కర్ రెడ్డి ఆయనతో సమావేశమై గ్రామంలోని సమస్యలను విన్నవించి పరిష్కరించాల్సిందిగా కోరారు. విద్యుత్, డ్రైనేజీ, సిసి రోడ్లు, మంచినీరు తదితర సమస్యలను సాంబిరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డిని శాలువా పూలమాలతో భాస్కర్ రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీ ఓ నందకిషోర్, కార్యదర్శి శశి కుమార్ ఉన్నారు.

# సమస్య పరిష్కారానికి క్యాబినెట్ సబ్ క్యాబినెట్ కమిటీ నియామకం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన వికారాబాద్ జిల్లా సర్వేయర్ సంఘం అధ్యక్షులు అరిగే సుధాకర్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): జీవో 317 సమస్య పరిష్కారానికి క్యాబినెట్ సబ్ కమిటీని నియమించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి ప్రభుత్వానికి టీఎన్జీవోస్ వికారాబాద్ జిల్లా సర్వేయర్ సంఘం అధ్యక్షులు అరి గే సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో రాష్ట్ర టీఎన్జీవోస్ ఉద్యోగుల తరఫున సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జీవో 317 సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని గత అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జి ఓ ఆర్ టి నెంబర్ 292 తేదీ24/2/2024 ద్వారా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్ కమిటీని నియమించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ నిర్ణయం పట్ల టీఎన్జీవోస్ యూనియన్ వికారాబాద్ జిల్లా పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు టీఎన్జీవోస్ జిల్లా సర్వేయర్ సంఘం అధ్యక్షులు అరిగే సుధాకర్ తెలిపారు. ఈ జీవో 317 ద్వారా గత రెండున్నర సంవత్సరాలు చాలామంది ఉద్యోగులు వారి యొక్క స్థానికతను కోల్పోయి ఇతర జిల్లా జోన్ లోకి బదిలీ అయ్యారని వారి కుటుంబాలకు దూరమైపోయి చాలా మనోవేదన అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. ఉద్యోగులందరికీ ఈ కమిటీ ద్వారా న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

అదేవిధంగా త్వరలోనే టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ నేతృత్వంలో రాష్ట్ర ఉద్యోగులు ఎవరైతే 317 ద్వారా స్థానికత కోల్పోవడం జరిగిందో వారి అందరి తరపున నివేదిక తయారు చేసి క్యాబినెట్ సబ్ కమిటీకి అందజేసి వారందరికీ న్యాయం జరిగేలా చేస్తారని ఉద్యోగులు ఎవరు ఆందోళన చెందవద్దని ఈ ప్రభుత్వ ఉద్యోగుల ప్రభుత్వమని కొనియాడారు ఉద్యోగులు ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేసే దిశగా వెళుతుందని అలాంటి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఉద్యోగులు అందరూ అండగా ఉంటారని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి
- ప్రజావాణికి 173 దరఖాస్తులు



ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి26):ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 173 ప్రజా ఫిర్యాదులను ఆయన జిల్లా ఎస్.సి కార్పొరేషన్ మల్లేశం, జిల్లా సర్వే ల్యాండ్ అధికారి రామ్ రెడ్డి లతో కలిసి స్వీకరించారు. వీటిలో భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు మరియు ఆసరా పెన్షన్, పంచాయతీ రాజ్, డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్, మెడికల్ డిపార్ట్మెంట్, డిస్టిక్ అగ్రికల్చర్, చీఫ్ ప్లానింగ్ ఆఫీస్, ఈ ఈ పీఆర్, ఇంజనీరింగ్, శాఖ లకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తండా అభివృద్ధికి కృషి

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్



మల్చుట్పల్లి తండాలో వేసిన సిసి రోడ్డు.

కోటపల్లి, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 26):మారుమూల ప్రాంతాల్లోని తండాలను ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ అన్నారు. కొత్తపల్లి మండల పరిధిలోని కంకణాలపల్లి అనుబంధ గ్రామం మల్చుట్పల్లి తండాలో 35 లక్షలతో గల్లీ గల్లీలో సిసి రోడ్డు వేశారు. ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు మారుమూల ప్రాంతాల్లోనే తండాలను పట్టించుకున్న పాపాన పోలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే ఎన్నికలలో ఇచ్చిన హామీలను సైతం అమలు పరుస్తూ... మారుమూల ప్రాంతాల్లోనే తండాలపై ప్రత్యేక దృష్టి సాధించడం సంతోషంగా ఉందన్నారు. తండా అభివృద్ధి కోసం అడిగిన వెంటనే నిధులను కేటాయించడంతో అందరూ గల్లి గల్లిన సిసి రోడ్లను వేసి తండ రూపురేఖలు మార్చుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను వెలికి తీసి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే గృహ జ్యోతి, 500 గ్యాస్ అమలుకు ప్రభుత్వం సన్నతమవుతుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను
# విజయవంతం చేద్దాం

- ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



వేంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26): వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం లో ఈ వో శ్రీనివాసులు లుతో కలసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సిద్ధాంతి పార్థ సారథి పంతులు అద్వర్యంలో కమిటీనీ ఏర్పాటు చేసుకొని బ్రహ్మోత్స్వాలను విజయవంతం చేయాల్సిందిగా సూచించారు. వచ్చే నెలల్లో జరిగే ఈ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.. అందరూ సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని కోరారు.



బహ్మోత్సవాల గురించి చర్చిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి.

## జనగాం గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన జడ్పీటీసీ దారా సింగ్



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జడ్పీటీసీ ధారాసింగ్,నారాయణ రెడ్డి.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి26):పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో ఎన్. ఆర్. ఈ. జీ. ఎస్ నిధులతో మంజూరు ఐన సీసీ రోడ్డు పనులను పెద్దేముల్ జడ్పీటీసీ దారా సింగ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎస్. నారాయణ్ రెడ్డి తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధి లో ముందు ఉంటుంది అని, జనగాం గ్రామానికి 15 లక్షల గ్రామీణ ఉపాధి హామీ నిధులు మంజూరు కావడం జరిగింది అని, ఇంకా ఎన్నో నిధులను ఎమ్మెల్యే సహకారం తో జనగాం గ్రామానికి ఇప్పించి గ్రామాభి వృద్ధికి తన వొంతు సహకారం చేస్తాను అని,ఎమ్మెల్యే అదేశాల మె రకు, ఈ పనులను ప్రారంభిచాము అని, తెలిపారు. ఈ కార్యక్రమం లో గౌడి వెంకటేశం,జనగాం పంచాయతీ కార్య దర్శి మల్లికార్జున్,పెంటప్ప,మాజీ ఉప సర్పంచ్ శివకుమార్, గడ్డం మల్లప్ప, బుల్ల లస్మప్ప, మాజీ సర్పంచ్ నర్సిములు, వెంకటేశం, బుల్ల మల్లప్ప, శ్యామల్, గోరెప్ప తదితరులు పాల్గొన్నారు.

# భవాని మాత పల్లకి సేవ

- మరియమ్మ సేవాలాల్ మహారాజ్ ఆలయ వార్షికోత్సవం
- డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పెంటయ్య



పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26): ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పెంటయ్య అన్నారు. మండల పరిధిలోని తిరుమలపూర్ గ్రామంలో వెలిసిన మరియమ్మ సేవాలాల్ మహారాజ్ ఆలయ 8వ, వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలు ఆలయ ఆవరణలో హోమాలు యజ్ఞయాగాలు నిర్వహించి,అమ్మవారిని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు. గ్రామ ప్రజలకు అమ్మవారి అనుగ్రహంతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రాములు, వార్డ్ నెంబర్ రాజు, మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ పరుశురాం బాలు కృష్ణ గోపాల్ మేఘ తదితరులు పాల్గొన్నారు.

## జేకేఎంఆర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో
# విద్యార్థులకు చెక్కుల పంపిణీ



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచిగా చదవి ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ పట్టణంలోని కొండాబాలకృష్ణ రెడ్డి గార్డెన్‌లో 28 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ. 2,500 చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ... జస్టీస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆద్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో రూ. 1500 ఇచ్చేవారిమని.. ఈ ఏడాది నుండి రూ. 2,500 ఇస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు చిరు ఖర్చుల నిమిత్తం ఈ చిన్న సహాయం తమ ఫౌండేషన్ ఆద్వర్యంలో చేయడం జరుగుతుందన్నారు. ఇవే కాకుండా పాఠశాలలో మౌళిక సదుపాయాలు కూడా తమ ఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, ఎస్టీసెల్ అధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**సేల్ డిడ్ పోయింది**

Dr విద్యాసాగర్ అను నేను పిరం చేరు నుండి రెడ్డి పల్లి విలేజీకి వెళుతున్న క్రమంలో మార్గమధ్యలో నేను కొనుగోలు చేసిన ప్లాటుకు సంబందించిన దాక్యూమెంట్స్ 1.16808/2021
2.6806/2021
3.1991/2021
4.6807/2021
5.6709/2019
6.6809/2021
పడిపోయినావి దయచేసి ఎవరికైనా దొరికితే దయచేసి ఇక్రింది అడ్రస్ కు ఇవ్వగలరు

అడ్రస్:
పి విద్యాసాగర్ తండ్రి సుందర్ రావ్
విల్లా నెంబర్ 161 లిబడోమ్ విల్లాస్
కాలిమాందీర్. పిరంచెరు
బండ్లగూడ జగీర్
ఫోన్ నెంబర్ 8919464382

# కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## సిఐటియూ అనుబంధ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కిషన్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో గత రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న సుమారు 25 మంది మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు గత ఆరు నెలల నుండి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సిఐటియు అనుబంధ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కిషన్ అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుమారు 25 మంది పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఆరు నెలల నుండి పెండింగ్ ఉన్న వేతనాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్లు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మున్సిపల్ కార్మికులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలని, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కిషన్ సిఐటియు నాయకులు మున్సిపల్ కార్మికులతో కలిసి సోమవారం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ గుప్తా కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ మాట్లాడుతూ.... మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో చందన చెరువు జిల్లాలగూడలోని మున్సిపల్ పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు గత రెండు సంవత్సరాల క్రితం 25 మంది



కార్మికులను కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకొని వారికి రెగ్యులర్ కార్మికుల వలే వేతనాలు ఇవ్వకుండా చాలీచాలని జీతంతో (కేవలం 10,12 వెలతో) సరిపుచ్చి వారిని శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా వారంతపు సెలవులు, ఈఎస్ఐ, పీఎఫ్ లాంటి చట్టబద్ధ సౌకర్యాలతో పాటు సబ్బులు నూనెలు బట్టలు చెప్పులు తదితర రక్షణ పరికరాలను కూడా కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ పాలకవర్గంపై జోక్యం చేసుకొని వారికి రావాల్సిన పెండింగ్ వేతనాలతో పాటు రెగ్యులర్ కార్మికుల వలె సమాన పనికి సమాన వేతనాలు రూ.16,500/- లు అలాగే ఇటీవల పెంచిన మరో వెయ్యి రూపాయల వేతనాన్ని కలుపుతూ ఆయా కేటగిరీల వారిగా ఇవ్వాలని వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏం. యాదయ్య, యాదగిరి చారి, కె వి పి ఎస్ జిల్లా కార్యదర్శి ఎం. జె. ప్రకాష్,కె. ప్రకాష్ రెడ్డి, దాసరి బాబు, మున్సిపల్ కార్మిక నాయకులు సిహెచ్ యాదగిరి, భారతమ్మ, భావమ్మ, నరసింహ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా ఉన్న డ్రైనేజీ పైపులను తొలగించాలి

## కిస్మత్‌పూర్ మాజీవార్డు సభ్యులు మహమ్మద్ షానవాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 11 వ వార్డు ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డు నుంచి కిస్మత్‌పూర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో పైపులను రోడ్డుకు అడ్డంగా వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ షా నవాజ్ అన్నారు. కార్పోరేషన్ పరిధిలోని 11 వ వార్డులో గత కొన్ని రోజుల క్రితం హెచ్‌ఎండీఏ అధికారులు అభివృద్ధి పనుల నిమిత్తం ఏర్పాటు చేసిన పైపులను రోడ్డకు అడ్డంగా వదిలేసి వెళ్లారు. ఈ పైపులు అడ్డంగా ఉండటంతో ఈ మార్గంలో ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోడ్డు మార్గంలో రాత్రి సమయాల్లో ప్రయాణించే వారికి రోడ్డుకు అడ్డంగా ఉన్న పైపులు కనిపించగా వాటిని ఢీకొని ప్రమాదాల భారీన పడుతున్నారని తెలిపారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న పైపులను అధికారులు వెంటనే తొలగించాలని కోరారు. అధికారులు నిద్రమత్తును వీడి రోడ్డుకు అడ్డంగా ఉన్న పైపులను వెంటనే తీసి వేయాలని లేని పక్షంలో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు.

# స్నేహిత హిల్స్‌లో డ్రైనేజీ పనులను చేపట్టాలి

## కార్పొరేటర్ ప్రతినిధి సయ్యద్ ఖాజా

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని స్నేహిత హిల్స్‌లో నూతన డ్రైనేజీ పనులను చేపట్టాలని 14 వ వార్డు కార్పొరేటర్ ప్రతినిధి సయ్యద్ ఖాజా నూతన కమిషనర్ శరత్‌చంద్రను కోరారు. ఈ మేరకు కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సయ్యద్ ఖాజా మాట్లాడుతూ.. ఈ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టలేదని తెలిపారు. గత కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులను ప్రారంభించలేకపోయారని అసహనం వ్యక్తం చేశారు. భూగర్భ డ్రైనేజీ లేని కారణంగా రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుందని, వీటి ద్వారా కాలనీలో దోమలు విపరీతంగా పెరిగి స్థానికప్రజలు విషజ్వరాల భారీ పడుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. కమిషనర్ స్పందించి స్నేహితహిల్స్‌లో త్వరలోనే భూగర్భ డ్రైనేజీ పనులను చేపడుతామని హామీ ఇచ్చినట్లు వివరించారు.



# ప్రెస్ అకాడమీ చైర్మన్‌ను కలిసిన గుడిపల్లి శ్రీనివాస్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26) : తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమితులైన కె.శ్రీనివాస్‌రెడ్డిని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డిని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్‌అలీ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డితో కలిసి గుడిపల్లి శ్రీనివాస్ శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంకోసం కె.శ్రీనివాస్‌రెడ్డి అలుపెరుగని పోరాటం చేస్తారని ఆయన వివరించారు. ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి నియామకం కావడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఆయన నాయకత్వంలో జర్నలిస్టులు తమ హక్కుల సాధనకోసం అడుగులు వేయాలని ఆకాంక్షించారు.

# భక్తిశ్రద్ధలతో షబ్ ఎ బరాత్ వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26 ) మండల కేంద్రముతో పాటు మండల పరిధిలోని ఆకుతోటపల్లి పలు గ్రామాల్లో షబ్ - ఎ - బరాత్ పర్వదిన వేడుకలను ఆదివారం రాత్రి ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని జామ మసీదు, మహమ్మదీయ మసీదు, మసీదు హందేహిలాల్ లలో ఇమామ్ లు మౌలానా అబ్దుల్ వహీద్, లతీఫ్

ల ఆధ్యర్యంలో నమాజ్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సంధర్భంగా



రాతంత్రా జాగరణ చేసి ఖురాన్ పఠనం గావించారు. ప్రపంచంలోని ప్రజలంతా సుఖ సంతోషలతో ఉండాలని, పాడి పంటలు అభివృాఎద్ధి చెందాలని అల్లాహ్ ని ప్రార్థించారు. అనంతరం ఇషా నమాజు అనంతరం ఆరు రకాతుల నఫీల్ నమాజు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీదులో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు నాతే షరీఫ్, ఉపన్యాసం పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.

# మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా గంటా విజయ్



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26)ః మున్నూరు కాపు జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకురావడంతో అత్యంత క్రీయాశీలక పాత్ర పోషించి కేవలం ఏడేళ్ల కిందట నలుగురు సభ్యులతో మొదలై నేడు ఐదు వేల మంది సభ్యులతో రాష్ట్రంలోనే అతిపెద్ద సంఘంగా అవిర్భవించింది తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం (టీఎంకేజేఎఫ్). యువతకు క్రీడా పోటీలు, మహిళలకు బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తూ ముందుకెళ్తోంది. ఇటీవలే సంఘం డైరీ మరియు క్యాలెండర్‌ని సోమాజిగూడా ప్రెస్ క్లబ్‌లో ఆవిష్కరించారు. ఇక టిఎంకెజెఎఫ్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా గంటా విజయ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు, అధ్యక్షులు కొత్తా లక్ష్మన్‌పటేల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. విజయ్ ప్రస్తుతం ఆంధ్రప్రభ గండిపేట మండలం విలేకరిగా పనిచేస్తున్నారు. మణికొండలో నివాసం ఉండే విజయ్ మణికొండ, నార్సింగి మున్సిపాలిటీలో, బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో అత్యంత చురుగ్గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి భాద్యతను అప్పచెప్పినందుకు లక్ష్మణ్‌పటేల్‌కి ధన్యవాదాలు తెలిపారు.

# విగ్రహ ప్రతిష్టకు అంకురార్పణ

- చీర్యాల్ ఆలయంలో శ్రీ గంగా భ్రమరాంభిక సమేత మల్లిఖార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం
- మొదటి రోజు మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, రెవెన్యూ రిజిస్టేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి నవీన్‌మిట్టల్ పలువురు



చీర్యాల్ శ్రీ లక్ష్మీ నృసింహ్మా స్వామివారి సేవల్లో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.

కీసర,మేజర్‌న్యూస్ఃసంకల్ప సిద్దిగా పేరొందిన చీర్యాల్ శ్రీలక్ష్మీనృసింహ్మా స్వామి ఆలయంలో శ్రీ గంగా భ్రమరాంభిక సమేత మల్లిఖార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ప్రారంభమైయ్యాయి. పరమశివుడి ప్రీతిపాత్రమైన రోజు సోమవారం నాడు ఉదయం 9.15నిమిషాలకు గణపతి పూజతో ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, దర్మకర్త శ్రీహరిల సారథ్యంలో వైధిక కార్యక్రమాలు మొదలైన్నాయి. శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో శ్రీ గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మొదటి రోజు పూజా కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ, గోపూజ, పుణ్యాహవాచనం పంచగవ్యం, యంత్రమార్జనలు, యాగశాల ప్రవేశం, త్రిశూలపూజ, మృత్సంగ్రహణ, అంకుర్పాణ, అగ్నిమధనం, అగ్నిప్రతిష్ఠ, నీరాజన మంత్రపుష్పాము పూజా కార్యక్రమాలు జరుగగా పాల్గొనేందుకు మండలంలోని పలు గ్రామాల నుండే కాకుండా నగరంలోని పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున్న తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులందరికి ఆలయన చైర్మన్ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

స్వామివారి సేవల్లో ప్రముఖులు....

శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో శ్రీ గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మొదటి రోజు



గణపతి పూజల్లో పాల్గొన్న రాష్ట్ర ల్యాండ్ రిజిస్టేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ విట్టల్.

పూజా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్, రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్‌లతో పాటు పలువురు ప్రముఖులు స్వామి వారి సేవల్లో పాల్గొన్నారు. దర్శనానికి వచ్చిన ప్రముఖులకు ఆలయ ఫౌండర్ –చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిలు వేదపండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం స్వామివారి శేష వస్త్రాలతో సన్మా నించి తీర్థప్రసాదాలు స్వామివారి చిత్రపటంతో ఘనంగా ఆశీర్వచనం అందజేశా రు. అనంతరం నూతనంగా నిర్మించినటువంటి శ్రీ గంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారు ఆలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, కీసర మండలం ఎంపీపీ ఇందిరా లక్ష్మీనారాయణ, నాయకులుకోల క్రిష్ణ యాదవ్ గారు, మధు యాదవ్ , శివలింగాల శ్రీనివాస్ గౌడ్, రామిడి శ్రీనివాసరెడ్డి, ఇ. శ్రీనివాస్, బక్కని నర్సింగ్ రావు, విజయ రెడ్డి, హరిబాబు గౌడ్, రవి, ఇ.సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు.



## అక్రమ కలప ట్రాక్టర్, లారీ పట్టివేత



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26): అక్రమంగా కలపను తరలిస్తున్న ట్రాక్టర్, లారీని పోలీసులు పట్టుకున్నారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని కొండారెడ్డిపల్లి శివారులోని పొలాల్లో కలపను నరికి ట్రాక్టర్, లారీలో లోడ్ చేసుకొని కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తా మీదుగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటనలో ట్రాక్టర్, లారీని స్టేషన్‌కు తరలించి ఫారెస్టు అధికారులకు అప్పగించినట్లు ఎస్సై భరత్‌రెడ్డి తెలిపారు.

# బీసీలకు రాజ్యాధికారం దక్కాలి

- రిటైర్డ్ ఐపిఎస్ పూర్ణచందర్ రావు



రిటైర్డ్ ఐపిఎస్ అధికారి పూర్ణచందర్‌రావుకు బోకే అందజేస్తున్న శ్రీనివాస్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి26)ః బీసీలకు రాజ్యాధికారం దక్కాలని రిటైర్డ్ ఐపిఎస్ పూర్ణచందర్ రావు అన్నారు.సోమవారం బీసీ సమాజ్ మరియు మహాత్మా జ్యోతిరావు పూలే ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కుమ్మర రాజకీయ నాయకుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యారావు, కార్యదర్శి డాక్టర్ రవి శంకర్ ప్రజాపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన కుమ్మరి రాజకీయ ముఖ్య నాయకులతోపాటు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్



మాట్లాడుతున్న కుమ్మరి శ్రీనివాస్.

డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, యాంటీ కరప్షన్ బ్యూరో తెలంగాణ జె. పూర్ణచంద్రరావు ఐపిఎస్ హజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పక్షాన ధారూర్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు కుమ్మరి శ్రీనివాస్ పాల్గొని, తెలంగాణ రాజకీయాల్లో కుమ్మరులతో పాటు బీసీ కుల రాజకీయ నాయకుల యొక్క ఆవశ్యకత గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిడిగుంద ప్రజాపతి, రాచర్ల వెంకన్న, మల్లెల రామనాథం, వెంకటేశం, కొనుముల శ్రీనివాస్, సంద్ర వెంకటయ్య, నిదునూరి కనకయ్య, వేదాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలి

- పరిగి సిఐ శ్రీనివాస్
- కుల్కచర్ల పిఎస్‌ను ఆకస్మీకంగా తనీఖీ చేసిన సీఐ



రికార్డులను తనిఖీ చేస్తున్న సీఐ శ్రీనివాస్.

కుల్కచర్ల, మేజర్ న్యూస్(ఫిబ్రవరి26):ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని ,సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు సమస్యల పరిష్కరించేలా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోవాలని పరిగి సిఐ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన కుల్కచర్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అన్వేష్ రెడ్డి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఐదు మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

- రూ. 3740 స్వాధీనం
- టౌన్ సిఐ సంతోష్ కుమార్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 26)ః చట్ట వ్యతిరేక కార్యక్రమాలల్లో ఒక్కటైన పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్ల పై తాండూరు టౌన్ పోలీస్ లు మరో సరి కన్నెర్ర చేశారు తాండూరు పట్టణ సమీపంలోని పెద్దే ముల్ రోడ్ మార్గంలో గల టీ ఆర్ సి క్లబ్ ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఐదు మంది నీ సోమవారం నాడు పట్టుకున్నారు పేకాట ఆడుతున్న నమ్మదగిన వ్యక్తులు ఇచ్చిన మేరకు పోలిస్ లు రైడ్ చేసి పట్టుకున్నారు పేకాట అడుతు పట్టుబడిన వారిలో బర్నప్ప, రాఘవేందర్, సైలు, వెంకట్, ప్రలద్, లు ఉన్నారు వారి నుండి మూడు వేల ఏడు వందల నలబై రూపాయలతో పాటు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న ట్లు తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఏదైనా సమాచారం ఉంటే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని సీఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

# ప్రజా వాణి ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

- ప్రజావాణికి 120 ఆర్జీలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26)ః

ప్రజా వాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యత అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సి, డి సెక్షన్ సూపరింటెండెంట్ లు గీత, భూపాల్ అన్నారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయము లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 120 అర్జీలను స్వీకరించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ శిబిరాలతో నిరుద్యోగులకు ఉపాధి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26) : సయోధ్య హోమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్ స్వచ్ఛంద సంస్థ, జీఎమ్మార్ వరలక్ష్మీ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో మహిళలకు

## నార్సింగి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

ఉచిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం సంతోషంగా ఉందని నార్సింగి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం సయోధ్య హోమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్ స్వచ్ఛంద సంస్థ, జీఎమ్మార్ వరలక్ష్మీ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో బలహీన వర్గాలకు చెందిన మహిళలకు ఉచిత శిక్షణ కార్యక్రమానికి కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కౌన్సిలర్ జీ.శివారెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న ఎంతో మందికి ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు ఉచిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలను మహిళలు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ 30 రోజుల శిక్షణ తర్వాత 25 మంది మహిళలకు ఉపాధి కల్పించబడునని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆర్కే దుర్గేష్, విజయ్‌బాబు, జీఎమ్మార్ వరలక్ష్మీ ఫౌండేషన్ అధికారులు రమేష్ చొప్పారా, భారతి కోడె, సయోధ్య కార్యదర్శి మృదుల, వేములపాటిలు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను కలిసిన వీఆర్‌ఫర్ యు ట్రస్టు సభ్యులు



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26)ః ఆదివారం 3 మార్చి 2024 రోజున నేతాజి పార్కులో తలపెట్టనున్న హెల్త్ క్యాంప్ అనుమతి కోసం వీఆర్ ఫర్‌యు సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు, ట్రస్టు కోశాధ్యక్షుడు దిలీప్ కక్కడ్ సోమవారం మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనుమతిని మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్‌కి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# విద్యతోనే సమాజం అభివృద్ధి





ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26): విద్యతోనే సమాజం అభివృఎద్ధి చెందుతుందని కె పీటర్ వాట్సాల రాజు అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం చర్ల పటేల్ గూడా గ్రామంలో ఉన్న రాజమహేంద్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పిఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ పంపిణీ కార్యక్రమానికి ఏసిపి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని పేర్కొన్నారు. పిఆర్‌ఆర్ ఫౌండేషన్ విద్యార్థుల కోసం బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగా రావు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26 )ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్ప కొండ వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవాన్ని కనులారా చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రామలింగేశ్వర స్వామి కళ్యాణం కంటే ముందు శ్రీ మహాగణపతి పూజ, గణపతి హోమం లాంటి ప్రత్యేక పూజలు అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాపిశెట్టి రాము దంపతులు, రేగటి శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సాయిలు, అశోక్, నాగిళ్ల శ్రీనివాస్, వెంకట్ బి.వి.ఆర్, గుజ్జరి గోపి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## చేవెళ్ల సభకు భారీగా తరలిరావాలి : పూలపల్లి కృష్ణారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేవెళ్లలో నిర్వహించబోయే ప్రియాంకగాంధీ సభకు హాజరై విజయవంతం చేయాలని కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. చేవెళ్లలో మరో రెండు గ్యారంటీల అమలుకు రంగం సిద్ధమైందన్నారు. ఈ సభకు ప్రియాంక గాంధీ హాజరవుతున్నారని, ఆమెతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు హాజరై పథకాలను అట్టహాసంగా ప్రారంభించనున్నట్లు వివరించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26 )ఆమనగల్లు పట్టణ సమీపంలోని హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై ఆదివారం రాత్ర హెచ్.పీ పెట్రోల్ బంక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన నరసింహా, యాదయ్య లకు తీవ్ర గాయాలైనట్టు ఆమనగల్లు ఎస్సై బలరాం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యాదయ్య, నరసింహ ద్విచక్ర వాహనంపై హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద పెట్రోల్ పోసుకొని రోడ్డు దాటుతుండగా అటుగా వస్తున్నా ఓ కారు వారి మోటార్ సైకిల్ ను ఢీకొన్నది. ఈ ప్రమాదంలో నరసింహ కాలుకు గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి... మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించినట్లు ఎస్సై తెలిపారు. నరసింహ భార్య అలివేలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరువుతున్నట్లు ఎస్సై తెలిపారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26) : విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని క్రీడల్లోనూ సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్ అన్నారు. వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛాంపియన్‌షిప్ 2024 లో ఖానాపూర్‌కు చెందిన శంకరి నవీన్‌కుమార్ పాల్గొని సత్తాచాటడంతో ఆయనను పెద్దపులి కిషన్ సన్మానించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ.. నవీన్‌కుమార్ మరిన్ని పోటీల్లో పాల్గొని సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిస్మత్‌పూర్‌లో ప్రధాన రోడ్డును సమస్యను పరిష్కరించాలి

### కార్పొరేటర్ ప్రతినిధి నిఖిలా సంగారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26) : కిస్మత్‌పూర్ ప్రధాన రోడ్డు సమస్యను పరిష్కరించాలని బీజేఎంసీ కమిషనర్‌ను కార్పొరేటర్ ప్రతినిధి నిఖిలా సంగారెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం నిఖిలా సంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిఖిలా సంగారెడ్డి మాట్లాడుతూ.. కిస్మత్‌పూర్‌లోని అపోలో మెడికల్‌షాపు నుంచి వివేకానంద విగ్రహం వరకు ప్రధాన రోడ్డు మార్గం శిథిలావస్థకు చేరిందని, నూతన సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అస్లాంబిన్, నాయకులు సయ్యద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ డివిజన్‌గా తీర్చి తీద్దుతా...

● కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ● బోడుప్పల్ 5వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ● సుమారు 16 లక్షల నిధులతో ఎన్ఐఎన్ కాలనీలో తార్ రోడ్డు


అభివృద్ధి పనులను ప్రారంబిస్తున్న కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26)ః బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోనే 5 వ డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చి తీద్దుతానని కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని ఎన్ ఐ ఎన్ కాలనీలో వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మార్కెట్ వరకు నూతన రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ సుమారు 16 లక్షల నిధులతో నిత్యం రద్దీగా ఉండే మార్కెట్ రోడ్డు ప్రజల సౌకర్యార్థం నూతనంగా రోడ్డు నిర్మిస్తున్నామని, వేసవిని దృష్టిలో పెట్టుకుని డివిజన్లో మంచినీటి సమస్యలు లేకుండా ముందస్తుగా నూతన పైప్ లైన్ నిర్మాణాలు చేశామని, నిరంతర ప్రజాసమస్యలపై దృష్టి సారించి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోనే 5వ డివిజన్ ను అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. డివిజన్ అభివృద్ధిలో సహకరిస్తున్న మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, పాలకవర్గ సభ్యులకు డివిజన్ నాయకులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుపారు. ఈ కార్యక్రమంలో పన్నాల బుచ్చిరెడ్డి, వెంకటరెడ్డి, మాధవ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఆటో సత్యం, గణేష్, బ్యాంక్ మల్లయ్య గోపిరెడ్డి, రాధిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు

● అనఘాపురి కాలని, లుబిన్ డయాగ్నస్టిక్ సెంటర్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం
● వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26)ః ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు మేలుకలుగడమే కాకుండా సకాలంలో వ్యాధులను గుర్తించేందుకు వీలు కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ అన్నారు. బోడుప్పల్ నగర పరిధిలోని అనఘాపురి కాలనీ సంక్షేమ సంఘం, లుబిన్ డయాగ్నస్టిక్ సెంటర్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనఘాపురి కాలనీ ఉత్సవ మండపం వద్ద నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ వ్యాపార దృక్పథంతోనే కాకుండా సామాజిక సేవ దృక్పథంతో కాలనీలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అనఘాపురి కాలనీ అధ్యక్షులు వెల్లెంకి జయపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఆకుల సదాశివ, ఉపాధ్యక్షులు ఉమ్మడోజు యాదగిరి చారి, సమన్వయకర్త మంతెన అబ్బ సాయిలు, కార్యనిర్వాకులు కొత్తోజు కృష్ణ, తవిడబోయిన సుబ్రహ్మణ్యం, ఆకిటి సుధాకర్ రెడ్డి, గ్రీన్ సిటీ కాలనీ అధ్యక్షులు చామల బిక్షం రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ వాకిటి శ్రీనివాస్ రెడ్డి, చిన్నం బీరప్ప, బోడుప్పల్ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసర్ల బీరప్ప, లుబిన్ డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు బండి రాజశేఖర్, కె. ప్రవీణ్ కుమార్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పరిగి డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి

● మర్చి- 4న వికారాబాద్ ఎస్పి ఆఫీస్ ముట్టడిస్తాం
● ప్రజా సంఘాల ఐక్య వేదిక పిలుపు


కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26)ః భూ వివాదలో జోక్యం చేసుకొని అధికార పార్టీ నాయకులతో ఆటంకాలకు గురిచేస్తూ బాధితుడు అయూబ్ అనే వ్యక్తిని బెదిరించి, ఖాస్తు విడిపించి అధికార పార్టీ భూ కబ్జాదారులకు భూమి కబ్జా ఇప్పించి, అవినీతి అక్రమాలకు పాల్పడిన పరిగి డీఎస్పీ కరుణ సాగర్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చెయ్యాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దోమ మండలం డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఎల్ ఎచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల అధ్యక్షులు ఎచ్. సత్తయ్య, నాయకులు మాట్లాడుతూ... దోమ మండలపరిధిలోని ఉదన్ రావ్ పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ అయూబ్ అనే వ్యక్తి తిమ్మాయిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ -50/ఏ/1 లో విస్తీర్ణం :1-09 ఎకరాలు 2018లో కొనుగోలు చేసి ఆరు సం॥రాలుగా ఖాస్తులో ఉన్నారు. కాని అధికార పార్టీకి అనుచరులు కొందరు అయూబ్ భూమిని పరిగి డీఎస్పీ కరుణసాగర్ రెడ్డి, అప్పటి దోమ ఎస్ఐ రవి సహకారంతో అక్రమంగా కబ్జా చేశారన్నారు. బాధితుడు దోమ పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేయగా అప్పుడున్న ఎస్ఐ రవిగౌడ్ కనీసం ఫిర్యాదు కూడా తీసుకోలేదని తెలిపారు. **దరఖాస్తు తీసుకోవాలంటే ఖర్చు అవుతుందని, 30 వేల రూపాయలు బాధితుల దగ్గర అప్పుడున్న ఎస్ఐ రవి ఫోన్ పే ద్వారా అతని అనుచరులకు 30 వేయిల రూపాయలు** ట్రాన్స్‌పర్ చేయించుకున్నాడన్నారు. అయినా కేసు నమోదు చేయలేదని దీంతో డీఎస్పీ కైనా ఫిర్యాదు ఇద్దామని డీఎస్పీ దగ్గరికి వెళ్తే ఆ కబ్జా చేసే వాళ్ళు అధికార పార్టీ అనుచరులు మేమేం చేయలేమని సమాదాన మిచ్చారని తెలిపారు. అధికార పార్టీ నాయకులు చట్టావిరుద్దంగా కబ్జాలు చేస్తే వారితో కుమ్మక్కై బాధితులకు అన్యాయం చేస్తున్నాడు. ఒకవేళ అధికార పార్టీ నాయకులకు భయపడితే ఉద్యోగానికి రాజీనామా చేసి ఇంటి దగ్గర కూర్చోవాలి. లేదా అధికార పార్టీ నాయకుల ఇంట్లో ఏమైనా పనిచెయ్యాలన్నారు. కాని ప్రజల కోసం పనిచేస్తామని ప్రజలను మోసం చేసే అధికారుల వల్ల సమాజా నికి నష్టమన్నారు. ప్రజా సేవకులుగా ఉంటామని అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాయడం సిగ్గుచేటు అన్నారు. పరిగి డీఎస్పీ గతంలో ఓ భూమి సివిల్ విషయంలో కూడా గిరిజన యువకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారు. ఆ కేసువిషయంలో డీఎస్పీ ఆఫీసులో పంచాయితీ పెట్టి ఆ గిరిజన యువకుల కు1.30కోట్లా రూపాయలు ఇపిస్తానని డీఎస్పీ సెట్టిల్మెంట్ చేసి చివరకు ఆ గిరిజన యువకులను డీఎస్పీ మోసం చేశాడు. ఈ రకంగా అనేక సివిల్ కేసులలో అనేక మంది బాధితులను ఇబ్బందులకు గురిచేశారు. ఎస్సి, ఎస్టీ కేసులలో బాధితులను ఇబ్బందులకు గురిచేశాడన్నారు. ఇలాంటి డీఎస్పీ వల్ల పరిగి, కొడంగల్ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఈలాంటి చట్టావ్యతిరేక కార్యకలపాలు చేస్తున్న పరిగి డీఎస్పీ కరుణ సాగర్ రెడ్డి ని వెంటనే చర్యలు తీసుకోక పోతే మర్చి-4 న ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో వికారాబాద్ ఎస్పి కార్యాలయం ముట్టడిస్తామని ప్రభుత్వం హెచ్చరించారు. ఈ కార్యక్రమం రఘురామ్, సత్తయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.




**ఫోన్ పే ద్వారా ఎస్ఐ అనుచరులకు 30 వేయిల రూపాయలు ట్రాన్స్‌పర్**




## ఉచిత కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరం

● ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
● మా శారధ ఆసుపత్రి వ్యవస్థాపకుడు డా. రాజశేఖర్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24)ః మా శారద ఆసుపత్రి యాజమాన్యం ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని మా శారద ఆసుపత్రి వ్యవస్థాపకుడు డాక్టర్ రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే వైద్య శిబిరానికి అదనంగా ఉచిత కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స ( చేతి ) శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 26 నుండి మార్చి 3 వరకు ఉచిత కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స ఉంటుందని తెలిపారు. ఉచిత కుటుంబ నియంత్రణ చికిత్స ల్యాబ్ టెస్టులకు, మందులకు డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని డాక్టర్ రాజశేఖర్ స్పష్టంగా వివరించారు. ఇతర వివరాలకు ఎన్నేపల్లిలో గల మా శారద ఆసుపత్రి ఫోన్ నంబర్లు 94933 19603, 08416 295500 కు సంప్రదించాలని కోరారు.

# విద్యుత్ షాక్‌తో భార్యాభర్తలు మృతి

### బురాన్‌పూర్‌లో అలుముకున్న విషాధఛాయలు


విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందిన భార్యాభర్తలు లక్ష్మయ్య, లక్ష్మీ



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26): విద్యుత్ షాక్‌తో భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన బొంరాస్‌పేట్ మండలంలోని బురాన్‌పూర్ గ్రామంలో సోమవారం జరిగింది. ఎస్సై అబ్దుల్‌రవూఫ్ తెలిపిన వివరాల మేరకు...గ్రామానికి చెందిన బోయిని లక్ష్మయ్య (48), భార్య బోయిని లక్ష్మి (40) సోమవారం ఉదయం భార్య లక్ష్మి ఇంటి ఆవరణలో ఉన్న రేకుల కింద తీగపై ఉతికిన దుస్తులను ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ షాక్‌కు గురైంది. గమనించిన భర్త లక్ష్మయ్య ఆమెను కాపడేందుకు వెళ్లగా ఆయనకు కూడ విద్యుత్ షాక్ తగలడంతో ఇద్దరు అక్కడిక్కడే ప్రాణాలు వదిలారు. ఈ సంఘటనలో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పరటగి ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సంఘటనపై మృతుడి సోదరుడు రాంచంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# 40లక్షలతో అభివృద్ధి పనులు


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ వసుపతి ప్రణీత.

కీసర, మేజర్‌న్యూస్ః

దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయి. సోమవారం మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్‌గౌడ్ చేతలు మీదుగా 10వ వార్డులో 20 లక్షలతో సిద్ధార్థ నగర్ కాలనీ, వెంకటరమణ కాలనీ ఫేస్ 2, స్ట్రీట్ నెంబర్ 01లో సి సి రోడ్డు నిర్మాణం, 17 వార్డులో 20 లక్షలతో సి.సి రోడ్డు, భూగర్భ మురికి కాలువ నిర్మాణం. మొత్తంగా 40 లక్షలతో మున్సిపల్ సాధారణ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఖి రాజ మల్లయ్య, డిఈఈ . చిరంజీవులు, స్థానిక వార్డు కౌన్సిలర్లు ముప్ప శ్రీలత, మోర మౌనిక, మోర నరహరి రెడ్డి, ముప్పా రామారావు, కాలనీ ప్రెసిడెంట్‌లు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆర్‌బిఐ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించే

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వెల్లడి
- ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి26):రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు.26 నుండి 29 వరకు జరిగే వారోత్సవాల సందర్భంగా పొదుపు చేయడం అలవాటు చేసుకోండి, ఆర్థిక లాభాలను ఆర్జించండి, సైబర్ స్మార్ట్ అవ్వండి అనే వాల్ పోస్టర్లను బ్యాంకు అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు 28, 29 తేదీల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహ న కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 29న తాండూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించి అవగాహన కార్యక్రమ ంలో వ్యాసరచన , నినాదాలు, పోస్టర్ మూడు విభాగాల్లో పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంబాబు, వివిధ బ్యాంకుల మేనేజర్లు శ్రావణి, గంగాధర్, శృతి, మమత సర్పరాజు ఖా, హఫీజ్ నవాజ్ ఖాన్ లు పాల్గొన్నారు.

# మాభూమి మాకు కావాలి

- సర్వేనెంబర్ 225/2, 231/2 గల భూమి ప్రభుత్వ భూమి కాదు
- మా దగ్గర ఆధారాలు ఉన్నాయి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి26):జల్ పల్లి మున్సిపాలిటీ సర్వేనెంబర్ 225/2, 231/2 గల భూమి ప్రభుత్వ భూమి కాదని అది మా సొంత భూమి అని భూ యజమాని జి సుధీర్ అన్నారు.సోమవారం సుధీర్ అతని తల్లి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.జల్ పల్లి మున్సిపాలిటీ చెరువు కట్ట కింద గల సర్వేనెంబర్ 225/2, 231/2 గల భూమి ప్రభుత్వ భూమి కాదని అది మా సొంత భూమి అని అన్నారు. కొంతమంది కాంగ్రెస్ నాయకులు ప్రైవేటు భూమిని ప్రభుత్వ భూమిగా గుర్తించి అక్కడ పేదలకు ఇల్లు ఇస్తాననడం సరైనది కాదని అన్నారు.మా తండ్రి అయిన నాగభూషణం స్వతంత్ర సమరయోధుడు, 1961లో 9ఎకరాల 9గుంటల భూమిని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది.1968లో మా తండ్రి లలిత భూషణంను పెళ్లి చేసుకున్నారు.అప్పటి నుండి జల్ పల్లి మున్సిపాలిటీ సర్వేనెంబర్ 225/2, 231/1లో గల 9ఎకరాల 9గుంటల భూమి లలిత భూషణం పేరు మీద ఉంది.మా దగ్గర పట్టా పాసుబుక్కు, పత్రాలు కూడా ఉన్నాయన్నారు.అయితే తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ధరణిలో మా పేరు ఎక్కలేదు, కానీ రికార్డులలో మా పేరు ఉంది.ఇప్పటికీ మా తల్లి లలిత భూషణంకు ఈ భూమిపై పింఛన్ కూడా వస్తుంది.ఇది మా సొంత భూమి మా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయి. కానీ ఆదివారం కొంతమంది కాంగ్రెస్ నాయకులు వచ్చి ప్రైవేటు భూమిని ప్రభుత్వ భూమిగా గుర్తించడం సరైంది కాదని అన్నారు.సర్వే చేయించండి ప్రభుత్వ భూమి అయితే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.కానీ ఆధారాలు లేకుండా ప్రైవేటు భూమిని ప్రభుత్వ భూమిగా కాంగ్రెస్ నాయకులు అనడం పేదలకు ఇల్లు కట్టిస్తానానడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.అయితే ఈ విషయంపై పహాడీ షరీఫ్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామని,కానీ అక్కడ ఫిర్యాదు తీసుకోలేదన్నారు.త్వరలోనే మండల రెవెన్యూ అధికారులతో సర్వే చేయిస్తాము అని జి సుధీర్ భూషణం తెలియజేశారు.

# మా ఇళ్ళను 118 కింద రెగ్యులరైజ్ చేయాలి

- సాయి ప్రియ నగర్ వాసుల వినతి
- డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- రాంపల్లి పేదలు డిమాండ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఫిర్యాదుదారులు కదలివచ్చారు. దీనితో ప్రజావాణి హాల్ కిక్కిరిసి పోయింది. ఇందులో, జిల్లాలోని వివిధ కాలనీల ప్రజలతో పాటు, తమ సమస్యలను విన్నవించుకోటానికి వచ్చిన అనేక మంది ఉన్నారు. దీనితో కలెక్టరేట్ లో సందడి నెలకొంది. కాగా, ఈ సారి ప్రజావాణి ఫిర్యాదులను సి – సెక్షన్ సూపర్ఇంటెండెంట్ గీత, డి – సెక్షన్ సూపరింటెండెంట్ భూపాల్‌లు స్వీకరించారు.

**తమ ఇళ్లను క్రమభద్దీ కరించాలి...సాయిప్రియ నగర్ కాలనీ వాసుల డిమాండ్:**

ఇందులో ముఖ్యంగా, ఫర్జాధిగూడ, సాలార్ జంగ్ కంచ – పర్వతాపూర్ గ్రామ సాయిప్రియకాలని కి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున కలెక్టరేట్ ప్రజావాణి కి కదలి వచ్చారు. గత ప్రభుత్వం తమ ఇళ్ళ ను 118 జీవో కింద రెగ్యులరైజ్ చేయటానికి జీవోను విడుదల చేసిందని, అయినా ఇప్పటి వరకు ఏమీ చేయలేక పోయారని, అందువల్ల తమ ఇళ్లనే వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ప్రజావాణిలో వినతి పత్రం దాఖలు చేశారు. దీనిపై కలెక్టర్ ను కలిసి విన్నవించుకోటానికి ప్రయత్నం చేస్తే, కలెక్టర్ మాట్లాడటానికి సమయం కూడా ఇవ్వటం లేదనీ సాయిప్రియనగర్ కాలనీ అసోసియేషన్ నాయకులు నారగోని ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు.



**డబుల్ బెడ్ రూముల్లో సదుపాయాలు కల్పించాలి:**

పేదలకు గత ప్రభుత్వం పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళలో కరెంట్, మంచినీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని రాంపల్లి లో ఇళ్లు తీసుకున్న పేదలు జిల్లా కలెక్టర్ ను కోరారు. దాదాపు 50, 60 మంది పేదలు కలెక్టరేట్ కు కదిలి వచ్చారు. వారు కూడా ప్రజావాణిలో వినతి పత్రం దాఖలు చేసుకున్నారు. నిధుల అందుబాటును బట్టి సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ప్రజావాణి లోని అధికారులు సర్ది చెప్పటంతో వారు వెనుదిరిగారు. ఇలా , ఎల్.బి.నగర్ నుంచి అలాగే ఇతర ప్రాంతాల నుంచి అనేక మంది ప్రజావాణిలో ఫిర్యాదులు దాఖలు చేసుకున్నారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ సారి ప్రజావాణి కి హాజర్ కాకుండా, సిబ్బందిని పంపించటం ఈ సారి ప్రజావాణి ప్రత్యేకత.



# బీజేఎంసీలోని సమస్యలను పరిష్కరించాలి

## : కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ఒకటవ వార్డులో తిరుమల హిల్స్ నుంచి యాదయ్య నగర్, ఇండస్ వ్యాలీ, హిమగిరినగర్ వెస్టన్ కాలనీలకు రోడ్డును ఏర్పాటు చేసినా వీధిదీపాలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను కమిషనర్‌కు వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాత్రుళ్లు వాహనదారులకు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను నివారించడమే కాకుండా ఇతర సమస్యలకు చెక్ పెట్టినట్లు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తె లిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్, కార్పోరేషన్ క్యాషియర్ కృష్ణయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా

# సౌకర్యాలు కల్పించాలి

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26) : ప్రజల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరించేందుకు రూ.9.59కోట్ల నిధులు మంజూరవడంతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైల్వే అధికారులకు ప్రజలకు అవసరమైన పనులు చేసి వసతులను కల్పించాలన్నారు. అండర్‌గ్రౌండ్ రహదారుల నిర్మాణంవల్ల ఎలాంటి ఉపయోగంలేదని, కొత్తూరు, చిల్కమర్రివద్ద నిర్మించిన అండర్ పాసింగ్ రహదారుల్లో వర్షాకాలంలో వర్షపునీరు నిలిచి ప్రజలు, ప్రయాణీకులు, వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. గతంలో చటాన్‌పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణంకోసం తయారు చేసిన ప్రతిపాధనలను కాదని కొందరి స్వార్థంకోసం కొత్తగా ప్రతిపాధనలు తయారు చేశారని, అది సరైన విషయం కాదన్నారు. నాయకుల స్వార్థంకోసం డిజైన్‌ను మార్చడం ఏమిటని ప్రశ్నించారు. చటాన్‌పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం విషయంలో మొదటి నమూనాను అమలు చేసేలా చర్యలు తీసుకునేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్కా నర్సింహారెడ్డి, నాయకులు అందె బాబయ్య, కక్కునూరి వెంకటేష్‌గుప్త, చెట్ల వెంకటేష్, నాగిళ్ల గోపాల గుప్త, మనోహర్‌రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, దంగు శ్రీనివాస్‌యాదవ్, అందె మోహన్, ముభారక్‌అలీఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల సందర్భంగా

# జిల్లాలో పటిష్టమైన బందోబస్తీ

- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి26):ఇంటర్ పరీక్షల సందర్భంగా జిల్లాలో పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు.జిల్లాలోని అన్ని పరీక్షల కేంద్రాల దగ్గర 144 సెక్షన్ ఉంటుంద న్నారు.కావున ఎవరూ కూడా పరీక్ష కేంద్రాల దగ్గర గుమికూడవద్దని, ఎవరైనా పరీక్ష కేంద్రాల దగ్గర చట్ట వ్యతిరేఖ కార్యక్రమా లకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కలలో ఉన్నటువంటి జిరాక్స్ కేంద్రాలు పరీక్షల సమయంలో మూసి వేయలన్నారు.వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలో 11, పరిగి సబ్ డివిజన్ పరిధి లో 9 మరియు తాండూర్ సబ్ డివిజన్ పరిధిలో 9 మొత్తం జిల్లాలో 29 పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు.జిల్లా ప్రజలు ఇట్టి విషయంపైన దృష్టి సరించి పోలీస్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

● తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్..రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. శ్రీనివాస్


కలెక్టరేట్ ముందు నిరసన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ, జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ గ్రామ పంచాయతి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, కొత్త ప్రభుత్వం వచ్చినాక కూడా గ్రామ పంచాయితీ కార్మికుల జీతాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు కార్మికుల సమస్యలపై అనుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మికుల జీతాలు ఇప్పుడు వరకు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే గ్రామపం చాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంత రం డి.ఆర్.వో.కు మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపం చాయ తీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, నాయకులు కృష్ణ, శ్రీనివాస్, సుగుణ, రవి, నరసింహ శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## మానవత్వం చాటుకున్న 'అమ్మ నాన్న' ఫౌండేషన్


వృద్ధుడికి కటింగ్ చేస్తున్న అమ్మనాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రవీణ్‌కుమార్



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26): అనాథ చిన్నారులు, అభాగ్యులకు సేవా కార్యక్రమాలతో అమ్మనాన్న ఫౌండేషన్ మానవత్వం చాటుకుంటుంది. సోమవారం కొడంగల్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్డు పక్కన నడవలేని స్థితిలో ఉన్న ఓ వృద్ధుడికి స్నానం చేయించి నూతన వస్త్రాలతో మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని వాళ్లు, అనాథలకు మానవ సేవయే..మాధవ సేవగా భావిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ కమాన్ భూమి పూజా



మేడిపల్లి మేజర్ న్యూస్ ఫిబ్రవరి 26: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ పరిధిలోని సత్యనారాయణ పురం కాలనీ శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయ కమాన్ నిర్మాణానికి భూమి నిర్వహించారు సుమారు 7.60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఈ కమాన్‌ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొడిగే ఉదయ్ గౌడ్ తన స్వంత ఖర్చులతో నిర్మాణానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, కాలనీ వాసులతో కలసి సోమవారం ఉదయ్ దంపతులు హాజరు కాగ వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య భూమి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో–అప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, ఆలయ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, కాలనీ అధ్యక్షుడు వెల్లంకి శశిధర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మల్లారెడ్డి,కృష్ణారెడ్డి, జంగారెడ్డి, ప్రతాప్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మదుసూదన్ రెడ్డి,కృపారెడ్డి,సోమిరెడ్డి, జగన్ ఆలయ పూజారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఛలో చేవెళ్ల సభను విజయవంతం చేయాలి

● పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మ్మోహన్ రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26)ః నేడు చేవెళ్ల లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పరిగి పట్టణంలో ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ మరియు ఎమ్మెల్యే లు అందరూ చేవెళ్ల పట్టణంలోని ఫరా కాలేజ్ ప్రాంగణంలో సాయంత్రం 04 గంటలకు బహిరంగ సభను ఏర్పాటు చేసి 6 గ్యారెంటీ లో భాగంగా మహాలక్ష్మి పథకం క్రింద తెల్ల రేషన్ కార్డు దారులకు రూ.500 సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు పథకాలను ప్రారంభించబోతున్నారని తెలిపారు. మరీ కొద్ది రోజుల్లో మిగితా హామీలు కూడా నెరవేరుస్తామని తెలిపారు. ఈ సందర్బంగా కాంగ్రేస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాల్సిందిగా తెలిపారు.

## మల్లన్న–బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం పాల్గొన్న నాయకులు భక్తులు



పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26)ః గ్రామదేవతల అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మండల పరిధిలోని కడుమూరు గ్రామంలో మల్లన్న–బీరప్ప స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. గత మూడు రోజులుగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు భక్తులు బోనాలు ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పలువురు ఆకాంక్షించారు. దీంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వివిధ గ్రామాల ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో 25 వేల

# టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

★ జాతీయ బీసీ సంఘం దోమ మండల అధ్యక్షులు గోవర్ధన్



దోమ,మేజర్‌న్యూస్ (పిబ్రవరి 26)ః గత ప్రభుత్వంలోని పది సంవత్సరాల నుంచి మెగా డీఎస్సీ ప్రకటించడం లేదని చదువుకున్న విద్యార్థులు నిరుద్యోగులు గా మిగిలిపోయారని సీఎం రేవంత్ రెడ్డి ని టెట్ నిర్ణయించి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నామని జాతీయ బీసీ సంఘం దోమ మండల అధ్యక్షులు గోవర్ధన్ అన్నారు. నోటిఫికేషన్ కోసం హైదరాబాదులో జాతీయ బీసీ సంక్షేమ అధ్యక్షుడు ఎంపీ ఆర్ . కృష్ణయ్య డిమాండ్ చేయడం జరిగింది టెట్ నిర్ణయించాలని నిరుద్యోగులతో కలిసి విద్య శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి చేయడం జరిగిందన్నారు.

## జర్నలిస్టు శంకర్‌పై దాడి హేయమైన చర్య

● బొంపల్లి మాజీ ఉపసర్పంచ్ రఫిక్ పాష



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26)ః తెలుగు దినపత్రిక చీఫ్ ఎడిటర్, సీనియర్ జర్నలిస్టు శంకర్ పై కొంతమంది దుండగులు దాడి చేయడం హేయమైన చర్య అని అలాగే దాడి చేసిన దుండగులని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని బొంపల్లి మాజీ ఉపసర్పంచ్ రఫిక్ పాష డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభ్యున్నతికి ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న జర్నలిస్టుల పాత్ర అనిర్వచనీయమని అలాంటి జర్నలిస్టులపై దాడులు చేయడం బిఆర్ఎస్ పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై నిత్య పోరాటంచే స్తుంటారని కలం పై దాడి పిరికిపంద చర్య అని ఆయన హెచ్చరించారు. దాడి చేసిన వ్యక్తులు ఎంతటి వారైనా వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో ప్రభుత్వ వైఫల్యంగా పరిగణించబడుతుందని ఆయన అన్నారు.



రంగారెడ్డి జిల్లా బి.జే.ఆర్. భవన్ లో షెడ్యూల్డ్ కులాల వసతి గృహ విద్యార్థులకు నిర్వహించిన శిక్షణా శిబిరం లో పాల్గొన్న మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అదికారి జి. వినోద్ కుమార్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీకర్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ....

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 26):

## కొడంగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

## మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి


పాత కొడంగల్‌లో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26): కొడంగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని సన్‌సిటి కాలనీ, పాత కొడంగల్ 3వ వార్డులో పర్యటించారు. ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలపై ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఏఈ రాకేశ్‌రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, మురారి వశిష్ట, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.